# దోయేగు ద్రోహ చర్యలు ప్రతిఫలం పొందాయి

## (21:1-22:22)

సముద్ర తీర జలాల పటాలు, ద్రోహ కారణం కాదగిన జలాల కింద దాగియున్న రాతి చట్లను సూచిస్తాయి. ఈ రాతి చట్లు ఏ హాని లేనట్టు స్వచ్ఛంగా కనిపించినా, అవి భయంకరమైన ఆపదలను. అనుమానం లేని నావికులకు వాటిని గూర్చిన అనేక హెచ్చరికలు ప్రకటన పత్రికల ద్వారా అందిస్తారు. నీటి అడుగున దాగిన ఈ చట్టు బండలవలె, నిష్కపటులుగా ప్రదర్శనమిచ్చే "హానికరమైన వ్యక్తులున్నారు" కాని అట్టివారు వాస్తవంగా విషంతోను, మృత్యువులతోనూ కూడి ఉంటారు.

ఎదోమువాడైన దోయేగు మొదటి సమూయేలులో అలాటి ద్రోహ చర్యకు గురుతుగాను, తనలా జీవించేవారికి హెచ్చరికగాను ఉన్నాడు.

దోయేగు ఎదోమీయుడుగా వర్ణింపబడ్డాడు. అతడు ఇశ్రాయేలీయుడు కాదు, పరాయివాడు, ఏశావు సంతతివాడు. దోయేగు జాతికిని ఇశ్రాయేలుకును మధ్య శత్రుత్వం ఉంది. విద్యవలనను అలవాటువలనను రాబోయే మెస్సీయా కొరకైన సద్భావాలను అతడు పంచుకోలేకపోయాడు. దోయేగు ఇశ్రాయేలు విశ్వాసానికి మత మార్పిడి పొందినవాడిగా కనిపిస్తాడు. ఎందుకంటె, నోబులో ఒక మత సంబంధమైన కార్యాన్ని నిర్వహిస్తున్నాడు (21:7). పశువుల కాపరుల్లో ప్రధానుడనే బిరుదుతో అతడు సౌలు ఆస్థానంలో ప్రముఖుడైన వ్యక్తిలా కన్పిస్తాడు.

### అతని ద్రోహ చర్యలు

మొదటి సమూయేలు గ్రంథపు పాఠకులకు దోయేగు ద్రోహ చర్యలు స్పష్టంగా కన్పిస్తాయి. దావీదు తన ప్రాణ రక్షణ కొరకు పరుగెత్తుతున్నాడు. ఆ కాలంలో అతడు ప్రత్యక్ష గుడారమున్న నోబుకు వెళ్లాడు. షిలోహు లయమయ్యాక, కాలక్రమంలో ప్రత్యక్ష గుడారాన్ని మరియు దాని సేవలును సౌలు నోబుకు తరలించినట్టున్నాడు. దావీదు జీవితం హీనమైన స్థితిలోనికి దిగజారింది. దేవునియందలి అతని విశ్వాసము బలహీనమైంది. మరియు అతడు తన బలాన్ని విశ్వసించాడు. అతడు ప్రధాన యాజకునితో అబద్ధమాడి ప్రతిష్ఠితమైన రొట్టెలను, గొల్యాతు ఖడ్గాన్నీ సంపాదించుకున్నాడు. దోయేగును గుర్తించిన తరువాత అతడు నోబునుండి త్వరగా వెళ్లిపోయాడు.

తన మత సంబంధమైన కార్యకలాపాన్ని ముగించుకున్న మీదట, దోయేగు రాజైన

సౌలు వద్దకు వెళ్లి జరిగిన సంఘటన నంతటిని తెలిపాడు. దోయేగు యొక్క సమాచారము మొదటిగా అంతరంగికంగా తెలిపి అటు తరువాత 22:6నుండి చెప్పబడిన బహిరంగపు కూడికలో తెలుపబడిందని కొందరు అంటారు. సత్యం చెప్పబడింది మరొక రూపం కలిగేలా పదాలు ఉపయోగించబడ్డాయి (22:9, 10). నిరపరాధులగు యాజకులకు శిక్ష విధించేలా అతని మాటలు సౌలుకు కోపము పుట్టించి, యాజకులందరిని నిర్దయగా సంహరించేలా చేశాయి. భయంకరమైన కనికరంలేని లేక నిర్దాక్షిణ్యమైన ఆ చర్యను సౌలు యొక్క సేవకులు జరపడానికి వెనుకాడుతుండగా "నీవు వెళ్లి యాజకులపై బడును" సౌలు దోయేగుకు సెలవిచ్చాడు. అతడు అలా చేసాడు. దోయేగు ఆ ద్రోహ చర్యను ప్లాన్ చేసి, సౌలు దాన్ని సాధించేలా మలుపు త్రిప్పాడు, తన ద్వేషాన్ని బట్టి విష్కపటులైన యాజకులను సంహరించాడు. అప్పుడు తన సాహస కృత్యమును గూర్చి అతడు "డంబంగా" చెప్పుకున్నాడు! బైబిలు మొత్తంలో యిలాటి మోటు రకపు మహాపరాధిని మనమెక్కడైనా కనుగొనగలమా? వారిలో తప్పించుకొనిన ఒకే ఒకని ద్వారా ఆ సమాచారము దావీదుకు అందినప్పుడు, కీర్తన 52 వ్రాయబడింది.

## అతని ద్రోహ గుణ లక్షణములు

దోయేగు శీలంలో ద్రోహ గుణం యొక్క లక్షణాలు యిమిడియున్నాయి. దోయేగువలె మనము వీటిని పెంపొందించకుండునట్లు జాగ్రత్తపడడానికి గాను వీటిని శ్రద్ధగా గుర్తించుదాం!

**అతడు తన నాలుకను బాధ్యతా రహితంగా ఉపయోగించాడు** (22:9, 10; కీర్తన. 52:2, 4). ప్రధాన యాజకుడు దావీదును ప్రశ్నించిన సంగతిని అతడు చెప్ప లేదు. తన గురికి అనుకూలంగా దోయేగు తన మాటలను మల్చుకున్నాడు. ఇంతకు తన గురి ప్రధాన యాజకుని నీచమైన స్థితిలో నిలపాలనేదే! "మోసము చేయువాడా, వాడిగల మంగల కత్తివలె నీ నాలుక నాశనము చేయ నుద్దేశించుచున్న"దని కీర్తన 52:2 చెప్తుతోంది. అతడు ప్రతి మాటను జాగరూకతతో ప్లాన్ చేసి ప్రయోగించాడు. అతడు యాజకులను లయపరచడానికి తన నాలుకను వినియోగించాడు (22:4). మ్రింగివేసే మాటలు యితరులను లయపరచి జీవితాలను నాశనం చేస్తాయి.

ద్రోహ గుణముగల వ్యక్తిని జాగ్రత్తలేని నాలుక ఎలా గుర్తిస్తుందో! యాకోబు 3:6 యిలా అంటుంది: "నాలుక అగ్నియే, నాలుక మన అవయములలో ఉంచబడిన పాప ప్రపంచమై సర్వశరీరమునకు మాలిన్యము కలుగజేయుచు, ప్రకృతి చక్రమునకు చిచ్చుపెట్టును; అది నరకముచేత చిచ్చు పెట్టబడును." పాపము యొక్క శోధనను అనుసరించి యితరులను నాశనం చేసే విషయాలను చెప్పడం ఎంత సులభం? దొయేగు యితరుల మీద ఎక్కులు చెప్పి దేవుని ప్రజలను పాడుచేశాడు. మన నాలుకలను స్వాధీనపరచుకొనకుంటే జరిగే నాశం యిలాటిదే. అంతరంగ యుద్ధ సమయంలోని నిరాశజనకమైన పరిస్థితిలో, లింకన్ తన సైన్యాధికారులందరితో సమావేశాన్ని జరిపాడు: అందులో ఒకడు మాటకారి. ఊరకనే ఉండడు. మాటకారియైన ఈ సైన్యాధిపతికి

నల్లని జుట్టు తెల్లని గడ్డం ఉంటుంది. అతనికి నల్లని జుట్టు తెల్లని గడ్డం ఎందుకుందని ఒక సైన్యాధిపతి లింకన్ను అడిగాడు. "ఎందుకంటె, అతని తలకంటె అతడు తన దౌడలకు ఎక్కువ పని పెట్టతాడు" అని లింకన్ బదులిచ్చాడు! బాధ్యతా రహితంగా మాట్లాడే వారిపట్ల అది తగిన సత్యమైయుంది!

**అతడు స్వార్థము యొక్క వశంలో ఉండిపోయాడు.** "అందులో నాకేముంది?" అని దొయేగు అడుగుతాడు. అతడు విశ్వానికే తనను కేంద్రంగా చేసికొన్నాడు. సౌలు వెర్రిపట్టినవాడై, తన చుట్టునున్నవారినందరిని ప్రశ్నించాడు (22:8). దోయేగు ఆ పరిస్థితిని అవకాశంగా తీసికొన్నాడు.

ద్రోహ చర్య అంతటికి పునాది యిక్కడ ఉంది. సార్థపరత్వాన్ని పోషించు కొంటున్నప్పుడు, మనం దేవుని మీద ఉంచవలసిన దృష్టిని కోల్పోతాం. సార్థపరత్వం దోయేగును దురాశకు నడిపించింది. సౌలు యొక్క మన్నన పొందడానికి గాను, అతడు ఏమి చేయడానికైనా సిద్ధపడ్డాడు. స్వార్థపరత్వము (కీర్తన. 52:7ఎ) అతనిని లౌకికానికి నడిపించినట్టు బయలుపరచుతోంది (రోమా 1:28).

దోయేగు అహంచేత ఎలా వశపరచబడ్డాడో ఆలాటివాటిని నేడు చూడడం ఎంత దుఃఖకరంగా ఉంటుందో! ద్రోహ చర్యకు నడిపించబడుతున్నారన్న వార్త వాస్తవాన్ని వారు చూడకుండ గ్రుడ్డితనం కలుగజేసింది (1 యోహాను 2:15; ఫిలిప్పీ. 2:4; కీర్తన. 52:7బి).

**అతడు పిరికివాడు.** దోయేగు అనేదానికి అక్షరార్థం పిరికివాడని. తన దుష్ట కార్యము జరిగించిన తరువాత అతడు దాని విషయమై డంబంగా చెప్పుకున్నట్టున్నాడు. కీర్తన. 52:1 యిలా అంటుంది: "శూరుడా, చేసిన కీడునుబట్టి నీ వెందుకు అతిశయపడు చున్నావు? (దేవుని కృపా కనికరము దినమెల్లా సహించును) దేవుని కృప నిత్యముండును." ఎంతటి విసుగు పుట్టించేవాడు! అందరును చూచునట్టుగా వేదికమీద తనను తాను పెట్టుకొని దానికి అతడు మర్యాద పొందగోరతాడు. గర్విష్టి, అపవిత్రుడు అనేవి ద్రోహ చర్య జరిగించే మనిషి యొక్క స్పష్టమైన రూప చిత్రమైయుంది. అహం "తనపై" డంబంగా చెప్పుకొంటుంది. మరియు దోయేగు దీనికి ఎంతో మంచి ఉదాహరణమై ఉంటాడు (రోమా 11:25; 12:16).

**అతడు ద్వేషముతో నింపబడ్డాడు.** అతనికి దయగాని కనికరంగాని లేదు. పసివారి విషయంలోను వృద్ధుల విషయంలోను ఏ కనికరము లేదనియు, ప్రాణమంటే గౌరవం లేదనియు గ్రహించినప్పుడు దోయేగు యొక్క క్రూరత్వం ఆశ్చర్యాన్ని పుట్టిస్తుంది. అతడు ఎంతటి ద్వేషము కలవాడంటే, యాజకుల యొక్క నిష్కపట్యం విషయంలో అతడు సౌలును కావాలని తప్పు త్రోవ పట్టించునంతగా చేసాడు.

ద్రోహి తనను తప్ప నిష్కపటులను గౌరవించడు. ద్రోహ చర్య జరిగించేవాని ప్రధానమైన గురి తనకు మేలు కలిగించుకొనడమే. అది ఆటంకపరచబడినట్టయితే, ద్వేషము నాశనం చేసే మార్గాన్ని కనుగొంటుంది!

**అతడు దేవునియందు నమ్మికయుంచలేదు.** ఆరాధించే తన స్వభావంలోనే నమ్మికలేని స్థితి విదితమైయుంది. ప్రత్యక్ష గుడారంలో హాజరైయున్నా, అతడు దేవునికి బహు దూరంగా

ఉన్నాడు (కీర్తన. 52:7ఎ). అతడు నియమాన్ని అనుసరించాడు గాని మనసుతో వాటిని ఆచరించ లేదు. ఇది నేడు కూడా సంభవించుతోంది (1 తిమోతి 2:8బి).

ద్రోహ స్వభావంగల వ్యక్తి దేవుని మీద ఆధారపడడు. దేవుడు తనపై ఆధారపడి యున్నట్టు ద్వేషము, స్పర్శలేనితనం గలవాడు ఊహిస్తుంటాడు. ద్రోహ చర్యకు దిగేవాడు తన కొరకు సొంత ప్రమాణాలను ఏర్పరచుకొంటూ, వాటినే చట్టంగా భావించుతూ ఉంటాడు. ప్రేమించుమనే దేవుని ఆజ్ఞలను అతడు పెడ చెవిని పెడతాడు.

రెండు పరిధులలో ఆనందించేవాడుగా కీర్తన. 52:3లో ద్రోహ చర్యకు పాల్పడే వ్యక్తి చిత్రీకరించబడ్డాడు: (1) దేవుని మంచితనాన్ని నిరాకరించినందున మేలుకంటె కీడు చేయడం - అంటే సన్మార్గపు క్రమాన్ని తిరస్కరించడం, (2) దేవుని నీతిని వదలుకొన్నందున, నిబంధన క్రమాన్ని త్రోసిపుచ్చడం జరిగింది.

## ద్రోహ చర్యకు తగిన బహుమానం

**ద్రోహ చర్య అంతా జవాబు** పొందుతుందని దోయేగు జీవిత వివరణ బయలు పరచుతుంది (హోషేయ 10:13ఎ). అంతములో దోయేగు యొక్క ద్రోహ చర్య విషాదకరమైన ప్రతిఫలాన్ని తెచ్చింది.

అధికమైన పాపంలోనికి దిగిపోయేలా అది బహుమానం పొందింది (కీర్తన. 52:3). పాపానికి అలవాటు పడినవాడు ద్రోహబుద్ధిని వదలలేదు. 2 పేతురు 2:14 యిలా అంటుంది: "వ్యభిచారిణిని చూచి ఆశించుచు పాపము మానలేని కన్నులు గలవారును, అస్థిరులైనవారి మనస్సులను మరులుకొల్పుచు లోభిత్వమందు సాధకముచేయబడిన హృదయముగలవారును, శాపగ్రస్తులై యుండి ..." ఎక్కువ వ్యర్థమైన మాటలలోను, ద్వేషము, వగైరాలలో పాల్గొంటున్నవాడిగా తన్ను తాను కనుగొంటాడు. దేవుని నిరాకరించినందున ద్రోహ బుద్ధిగలవాడు (కీర్తన. 52:3), కేవలం దోషంలోనే విడిచిపెట్టబడతాడు (రోమా 1:21-24). ఎంతటి విషాదకరమైన బహుమానమది!

**నాశనంతో అది బహుకరింపబడుతుంది** (కీర్తన. 52:5). దేవుని తీర్పు వృద్ధి చెందుచున్న మాటలతో వర్ణింపబడింది. మొదట "ఓటిమి," తరువాత "త్రోసివేయబడడం," కడపటిగా "ఆర్పివేయబడడం." త్వరితమైన, కఠినమైన, తీర్మానంతో కూడిన మార్పు లేకుంటే, విషాదకరమైన అంతం వస్తుందని దేవుడు ఈ విధంగా హెచ్చరించుతున్నాడు (లూకా 13:3).

**అది ఒంటరితనంతో బహుకరింపబడింది** (22:22). ఒకని శీలము బహిరంగంగా ప్రదర్శింపబడుతుంది, ఒకప్పుడు ప్రధానంగా లేక ప్రాముఖ్యంగా ఎంచబడిన కీర్తి మాసిపోతుంది. దోయేగు ఎలాటివాడో దావీదుకు తెలుసు. మరియు అతనితో ఏ పాలును దావీదు కోరలేదు. నేడు ద్రోహ చర్యకు పాల్పడే మనుష్యుడు కూడా అదే ప్రత్యుత్తరాన్ని పొందుతాడు - తనతో ఎవరును ఉండ నిష్టపడరు. స్వార్థపరమైన అతని ధ్యేయం, మంగల కత్తివంటి నాలుక, తీక్షణమైన ద్వేషం అనేవి నిరాకరించబడతాయి.

# ముగింపు

దోయేగునుండి మనం ఒక పాఠం నేర్చుకోవాలి: స్వార్థపరత్వం మన జీవితంలోనికి నాశనాన్ని తెచ్చిపెడుతుంది! దోయేగునందు "అంధత్వపు అభ్యుదయేచ్ఛ" యొక్క భయంకరత్వాన్ని మనం కనుగొంటాం. ఈ లోకంలో ముందుకుపోవాలి అనే ధ్యేయంతో ఏదైనా చేసేవారందరికి చెప్పబడని వినాశనం వేచియుంది. "అంధత్వపు అభ్యుదయేచ్ఛ" అనేది దొయేగు ఉపయోగించిన కేవలం ఒక ముసుగువంటిది. దొయేగు విజయం సాధిస్తున్నట్టు కన్పించాడు – అతడు సౌలు యొక్క అనుమతిని పొందాడు, ముందుకు వచ్చాడు కూడా, అయితే కేవలం ఒక క్లుప్త కాలంవరకు మాత్రమే. తరువాత అతడు నమ్మశక్యము కానంత బాధను, చెడుగును, లోతైన పాపాన్ని అనుభవించాడు (కీర్తన. 52:5).

జీవించుతున్నవారందరికి జీవితం రెండు కోరుకొనదగినవాటిని ఉంచియుంటుంది. దేవునితో ఉండి అన్ని రంగాల్లోను ఆయన వాక్యమంతటికి లోబడవచ్చు. మనం ధనవంతులమై, ఖ్యాతి గడించవచ్చు, కాని మనం తృప్తిపడతాం. ఈ మాటలతో కీర్తన. 52 ముగించుతుంది:

> నేనైతే దేవుని మందిరములో పచ్చని ఒలీవ చెట్టువలెనున్నాను. నిత్యము దేవుని కృపయందు నమ్మికయుంచు చున్నాను. నీవు దాని నెరవేర్చితివి గనుక నేను నిత్యము నిన్ను స్తుతించెదను. నీ నామము నీ భక్తుల దృష్టికి ఉత్తమమైనది నేను దాని స్మరించి కనిపెట్టుచున్నాను (కీర్తన. 52:8, 9).

లేదా, మనం దేవుడు లేకుండా కూడా జీవించవచ్చు – మనలను మనమే నమ్ముకొని మన ద్రోహానికి ప్రతిఫలాన్ని కోయవచ్చు. భూగోళంలో లెక్కలేనంతమంది తమ సైన్యాలతో తిరుగుతూ, తమ విగ్రహాలను నిలుపుకొంటూ, దేశాలను రూపొందించు కొంటూ, శత్రువులను జయించుకొంటూ తిరుగులాడారు. వీరు నిజమైన "బలవంతులు" కారు. వారికి ఓటమి తప్పక వస్తుంది, మరియు వారి చరిత్ర మరచిపోయిన స్థితిలోనికి మాసిపోతుంది. నీతిమంతుడైతే నిత్యము నిలిచియుంటాడు.

"మనుష్యులందరు లోనయ్యే దుష్ట కార్యములన్నిటిలో, ద్రోహ చర్య అనేది మోసము, పిరికితనము మరియు పగ అనేవాటితో కూడినదై బహుగా ద్వేషింపదగినదైయుంటుంది" అని రచయిత అన్నాడు. మహా గొప్ప పాతకాలు ద్రోహ చర్యను ఎన్నడు సమర్థించవు. ఎందుకంటె, ఏ సూత్రాలమీద సమాజం ఆనుకుందో ఆ నమ్మిక, భద్రత అనేవాటిని అది నాశనం చేస్తుంది. అపరాధాలను క్షమించుమని క్రైస్తవ్యం బోధిస్తుంది. అయితే దయ స్నేహమనే మారువేషంతో – వాటిపై ఆగ్రహించడం మానవత్వాన్ని న్యాయాన్ని సిగ్గుపరచేలా దిగజార్చడమే ఔతుంది!

"కుక్కను కుక్క తినే" మన సమాజంలో మరియు మన "గొంతు కోసే" వ్యాపారపు తత్వశాస్త్రంలో, ఎదోమీయుడైన దోయేగును క్రైస్తవులందరు గుర్తు చేసికొని, కార్య సాధనాలలో ముందుకు దూసికొని పోడానికిగాను ద్రోహ చర్యను సాధనంగా ఎన్నడు ఉపయోగించుకొన కూడదని తీర్మానించుకొందురు గాక. ద్రోహ చర్య అంతంలో ఒకడు చెల్లించదగినంత విలువైనది కాదు.